# హబక్కూకు 3వ అధ్యాయము

1 ప్రవక్తయగు హబక్కూకు చేసిన ప్రార్థన (వాద్యములతో పాడదగినది)
2 యెహోవా, నిన్నుగూర్చిన వార్త విని నేను భయపడుచున్నాను
యెహోవా, సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యము నూతన పరచుము
సంవత్సరములు జరుగుచుండగా దానిని తెలియజేయుము
కోపించునే వాత్సల్యమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుము
3 దేవుడు తేమానులోనుండి బయలుదేరుచున్నాడు
పరిశుద్ధ దేవుడు పారానులోనుండి వేంచేయు
చున్నాడు (సెలా.)
ఆయన మహిమ ఆకాశమండలమంతటను కనబడు చున్నది
భూమి ఆయన ప్రభావముతో నిండియున్నది.
4 సూర్యకాంతితో సమానమైన ప్రకాశము కనబడుచున్నది
ఆయన హస్తముల నుండి కిరణములు బయలు వెళ్లుచున్నవి
అచ్చట ఆయన బలము దాగియున్నది.
5 ఆయనకు ముందుగా తెగుళ్లు నడుచుచున్నవి
ఆయన పాదముల వెంట అగ్ని మెరుపులు వచ్చుచున్నవి
6 ఆయన నిలువబడగా భూమి కంపించును
ఆయన చూడగా జనులందరు ఇటు అటు తొలుగుదురు
ఆదికాల పర్వతములు బద్దలైపోవును పురాతన గిరులు అణగును
పూర్వకాలము మొదులకొని ఆయన ఈలాగు జరిగించువాడు
7 కూషీయుల డేరాలలో ఉపద్రవము కలుగగా నేను చూచితిని
మిద్యాను దేశస్థుల డేరాల తెరలు గజగజ వణకెను.
8 యెహోవా, నదులమీద నీకు కోపము కలిగినందుననా
నదులమీద నీకు ఉగ్రత కలిగినందుననా
సముద్రముమీద నీకు ఉగ్రత కలిగినందుననా
నీ గుఱ్ఱములను కట్టుకొని రక్షణార్థమైన రథములమీద
ఎక్కి వచ్చుచున్నావు?
9 విల్లు వరలోనుండి తీయబడియున్నది
నీ వాక్కు తోడని ప్రమాణము చేసి నీ బాణములనుసిద్ధపరచియున్నావు (సెలా.)
భూమిని బద్దలుచేసి నదులను కలుగజేయుచున్నావు.

10 నిన్ను చూచి ప్రవాహములుగా కంపించును
జలములు ప్రవాహములుగా పారును
సముద్రాగాధము ఘోషించుచు తన చేతులు పైకెత్తును.
11 నీ ఈటెలు తళతళలాడగా
సంచరించు నీ బాణముల కాంతికి భయపడి
సూర్యచంద్రులు తమ నివాసములలో ఆగిపోవుదురు .
12బహురౌద్రము కలిగి నీవు భూమిమీద సంచరించుచున్నావు
మహోగ్రుడవై జనములను అణగద్రొక్కుచున్నావు
13 నీ జనులను రక్షించుటకు నీవు బయలుదేరుచున్నావు
నీవు నియమించిన అభిషిక్తుని రక్షించుటకు బయలు దేరుచున్నావు
దుష్టుల కుటుంబీకులలో ప్రధానుడొకడుండకుండ వారి తలను మెడను ఖండించి వారిని నిర్మూలము
చేయుచున్నావు. (సెలా.)
14 బీదలను రహస్యముగా మ్రింగివేయవలెనని ఉప్పొంగుచు నన్ను పొడిచేయుటకై
తుపానువలె వచ్చు యోధుల తలలలో రాజుయొక్క ఈటెలను నాటుచున్నావు.
15 నీవు సముద్రమును త్రొక్కుచు సంచరించుచు నున్నావు
నీ గుఱ్ఱములు మహాసముద్ర జలరాసులను త్రొక్కును.
16 నేను వినగా జనులమీదికి వచ్చువారు సమీపించువరకు
నేను ఊరకొని శ్రమదినము కొరకు కనిపెట్టవలసి యున్నది
నా అంతరంగము కలవరపడుచున్నది
ఆ శబ్ధమునకు నా పెదవులు కదలుచున్నవి
నా యెముకలు కుళ్లిపోవుచున్నవి నా కాళ్లు వణకుచున్నవి
17 అంజూరపు చెట్లు పూయకుండినను
ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను
ఒలీవచెట్లు కాపులేక యుండినను
చేనిలోని పైరు పంటకు రాకపోయినను
గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను
18 నేను యెహోవాయందు ఆనందించెదను
నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను
19 ప్రభువగు యెహోవాయే నాకు బలము
ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును
ఉన్నతస్థలముల మీద ఆయన నన్ను నడవచేయును.

# Habakkuk 3

1 A prayer of Habakkuk the prophet upon Shigionoth. 2 O LORD, I have heard thy speech,
and was afraid: O LORD, revive thy work in the midst of the years, in the midst of the
years make known; in wrath remember mercy. 3 God came from Teman, and the Holy One
from mount Paran. Selah. His glory covered the heavens, and the earth was full of his
praise. 4 And his brightness was as the light; he had horns coming out of his hand: and
there was the hiding of his power. 5 Before him went the pestilence, and burning coals
went forth at his feet. 6 He stood, and measured the earth: he beheld, and drove asunder
the nations; and the everlasting mountains were scattered, the perpetual hills did bow: his
ways are everlasting. 7 I saw the tents of Cushan in affliction: and the curtains of the land
of Midian did tremble. 8 Was the LORD displeased against the rivers? was thine anger
against the rivers? was thy wrath against the sea, that thou didst ride upon thine horses and
thy chariots of salvation? 9 Thy bow was made quite naked, according to the oaths of the
tribes, even thy word. Selah. Thou didst cleave the earth with rivers. 10 The mountains
saw thee, and they trembled: the overflowing of the water passed by: the deep uttered his
voice, and lifted up his hands on high. 11 The sun and moon stood still in their habitation:
at the light of thine arrows they went, and at the shining of thy glittering spear. 12 Thou
didst march through the land in indignation, thou didst thresh the heathen in anger. 13 Thou
wentest forth for the salvation of thy people, even for salvation with thine anointed; thou
woundedst the head out of the house of the wicked, by discovering the foundation unto the
neck. Selah. 14 Thou didst strike through with his staves the head of his villages: they
came out as a whirlwind to scatter me: their rejoicing was as to devour the poor secretly.
15 Thou didst walk through the sea with thine horses, through the heap of great waters. 16
When I heard, my belly trembled; my lips quivered at the voice: rottenness entered into my
bones, and I trembled in myself, that I might rest in the day of trouble: when he cometh up
unto the people, he will invade them with his troops.

17 Although the fig tree shall not blossom, neither shall fruit be in the vines; the labour of
the olive shall fail, and the fields shall yield no meat; the flock shall be cut off from the fold,
and there shall be no herd in the stalls: 18 Yet I will rejoice in the LORD, I will joy in the
God of my salvation. 19 The LORD God is my strength, and he will make my feet like
hinds' feet, and he will make me to walk upon mine high places. To the chief singer on my
stringed instruments.